

# నచ్చినపిల్ల

కలువకొలను సదానంద

సూర్యుడు ఉదయిస్తున్నాడు. నిప్పు కణికలాంటి కిరణాలతో చీకటి పరదాల్ని చీకిరిబాకిరిగా చించి పోగ పెట్టేస్తున్నాడు. కాని ఆ తాసీల్దారుగారి గుండెల్లోని చీకటిని మాత్రం తరిమివేయలేకపోతున్నాడు.

చీకటి!

ఆ తాసీల్దారు హృదయంలో మాసిపోని చీకటి!

అమ్మాయికి పెళ్లి కాలేదు. "అమ్మాయికి పెళ్లి కాదు" అని అతని చీకటిగుండెల్లో గుబులుగా ఓయాలుగు.

ఆ అమ్మాయి [illegible]

[illegible] నిర్మలమైన మనస్సు. మాటలు ఎరుగాడని మృదుస్వభావం. విష్ణుకళికల్లా కమనీయమైన వంటి గుణగణాలు. కాని ఎంచేతనో ఆమెకు పెళ్ళి కాలేదు. ఆమెకు పెళ్ళి కాలేదని తాసీల్దారుగారి హృదయంలో చీకటిలాంటి ఓ బెంగ. సూర్యుడిలాంటి వాళ్ళు వెయ్యిమంది ఒక్కసారైనా ఆ చీకటిని పోగొట్టలేరు. అలా పోగొట్టగలిగేది ఒక్కడే — అదేదో ఓ.

అద్భుత దీపం. ఆ అద్భుత దీపమే ఓ అల్లా!

నవజీవనానికి నాందిలా—ఉషస్సు!

నిద్రలేచినా శయ్యమీద నుంచి లేవకుండా కిటికీలోంచి బయటికి చూపులు సారించాడు పాణిగ్రాహి.

నంచి మరువ మనస్సులా మనోహరంగా వుంది ప్రభాతం. దూరంగా, నీలికొండల అంచులకు పదును పెడుతూ ఆకాశంలో కొలువు తీరుతున్నాడు సూర్యుడు. వలపు తలపుతో ప్రక్కనే యున్న ప్రియురాలి చెక్కిళ్ళు ఎర్రబడటంలా—అరుణరాగంతో నిండి, అందాలు విరజిమ్ముతోంది అంబరం. పెరట్లో మల్లెతీగపైన కూర్చుని ఉయ్యాలలూగుతూ, రెక్కలు టపటపలాడిస్తూ కిచకిచమంటోంది—ఓ పిచ్చుక. 'ఝుం' ఝుమ్మంటూ ఎగిరివచ్చి, దానిమ్మ పూవుపై వాలి రేకులన్నీ తోసి లోపలికి జొరబడి—బలాత్కారంగా అందులోంచి తేనెనంతా జుర్రుకుంటోంది ఒక తుమ్మెద.

పానకంలో తీయదనంలా నీరెండొక్క వుత కల్లా—చక్కగా సాగుతూంటే నిదుల పానక పానకంలో పుడకలా పాత రాక...

"నీవు రుద్దే పంకతో ఒళ్ళంతా రక్కేసింది. అబ్బబ్బ!...ఆ గోళ్ళు అలా పెంచుకుని, నాకు వాతలు దీయకపోతే-మట్టసంగా కత్తిరించేసుకోరాదూ?" అంటూ గదిలోకి వచ్చాడు నారాయణ. పంచె, బనీను, భుజం మీద తుండుగుడ్డతో - విచ్చిపోయిన పత్తికాయలా వున్నాడతను.

పాణిగ్రాహి - దేవతలా. దేవతా శిల్పంలా కళ్ళార్పక, ఒళ్ళు మెదల్పక బయటికే చూస్తూ వున్నాడు. నారాయణ మూలమీద కూర్చుని "బావమరదీ!" అన్నాడు. బావమరిది పరాకునబడి పలకలేదు.

"ఆలోచనా?"

అంతరాయానికి లొంగని ఆలోచన.

"లేవవూ? గడ్డం చేసుకోవూ? నీళ్ళోసుకోవూ?..."

"మూడు చక్కని చిన్నది..."అన్నాడు—పరాకునబడి బదులు పలికేలేని పాణిగ్రాహి.

"ఎక్కడా?"అన్నాడు బావ విస్తుపోతూ.

"ఆ మేడ గదిలో వున్నది..."

*   *   *

పాణిగ్రాహి సెలవుల్లో అక్కయ్య యింటికి కాలక్షేపం కోసం వచ్చాడు. అక్కయ్య యింటే అతని ఇల్లు. ఎందుచేతనంటే - అతనికి 'నా' అన్నవాళ్ళింకెవరూ లేరు. అమ్మ, నాన్న పోయారు. లంకంత ఇల్లూ, మాయ లేనంత ఆస్తీ వున్నాయతనికి. కాని, ఎంత వున్నా ఏం ప్రయోజనం?... చిలకకు గోరింక తోడైతేనే కదా అందమూ, ఆనందమూ?...

"వచ్చే జన్మానికైనా గానీ, ఈ జన్మలో మాత్రం 'పాహీ! పాణిగ్రాహీ!' అంటూ పిలిచిన్ను కాళ్ళపై బడినా పెళ్ళి చేసుకోను.." అంటూ భీష్మప్రతిజ్ఞ ఒకటి చేసేశాడు పాణిగ్రాహి.

అతి దారుణమైన స్త్రీ జాతిని గురించి కాలేజీ మ్యాగజైనులో ఒక పోహాకల్పన వ్రాశాడు ......పూర్వం రాక్షసులందరూ బ్రహ్మను గురించి ఘోర తపస్సు చేశారట. బ్రహ్మ ప్రత్యక్షమై ఏం కావాలన్నాట్ట. "స్వామీ మాకీ మానవుల బాధ భరింపరానిదై పోయింది. బ్రహ్మాస్త్రాలూ, ఆగ్నేయాస్త్రాలూ—యింకా ఏవేవో ప్రయోగించి ఎక్కడున్నా మమ్మల్ని వెతికి వేటాడి చంపుతున్నారు. కోదండపాణి శ్రీరాముడు ముందుగా రామాయణం రచయించుకుని లోకప్రసిద్ధుడైన మా లంకాధీశుని అంతటి వాడినే పగబట్టి, పట్టి, కొట్టి, పొట్టను బెట్టుకున్నాడు. రక్షించు తండ్రీ!...పగ తీర్చుకునే శక్తులు ప్రసాదించు స్వామీ..." అని మొరలు బెట్టుకున్నారట.

అప్పుడు బ్రహ్మ— 'రాక్షసులారా! ఆలాగే వరమిస్తున్నాను. కృతయుగం అంతమై కలియుగం అవతరిస్తుంది. ఆ యుగంలో — స్త్రీలోకం భరతవర్షపు ఖండంలో—రాక్షసజాతి అంతే వుంటారు. అప్పుడు మీరందరూ ఆడవాళ్ళుగా పుడతారు. మీ నోటే మీకు వజ్రాయుధమౌతుంది. మానవ జాతిమీద మీకున్న ద్వేషాన్నంతా అప్పుడు చూపించి పగతీర్చుకోండి..."అని వరమిచ్చి అంతర్ధానమై పోయాట్ట. అందుకేనట—ఆడవాళ్ళంతా వాళ్ళ వాళ్ళ మొగుళ్ళను నల్లులు కరిచినట్లు కరిచేస్తున్నారట; నలుల్లి రాసినట్లు రాచేస్తున్నారట!

ఒకసారి ఒక బాలకవి పాణిగ్రాహిని— 'స్త్రీ'కి పర్యాయపదాలు తెలిస్తే కొన్ని చెప్ప—మన్నాడు. అప్పుడు పాణిగ్రాహి —"వనిత, ముదిత, మగువ, (మూర్ఖ) కాంతం. గయ్యాళి" అన్నాడు.

స్త్రీ అనగా గయ్యాళి అని ఎలా చెప్పగలవు?' అని ఎవరైనా అడిగితే—దానికి నిఘంటువుల్లాంటి విదగ్ధ సాక్ష్యాలు చూపి చెప్పగలడు—పాణిగ్రాహి...

...కోట్లో నాలుకలేని ఓ సద్బ్రాహ్మణి —నాలుకలో ఎముకలేని అతడి భార్యామణి —నాలుగు చీపురుకట్టలు ఒకటిగా కట్టి (సినిమాలో) బాదుతూంటే—పాణిగ్రాహి చూసి, గాంధీగారి కోతుల్లో ఒక కోతి జ్ఞాపకం వచ్చి కళ్ళు మూసుకున్నాడు. గొంతుకతో బొమ్మక్కయ్య, గొంతుక లేకుండా భర్త (అతని ఎముక చంకలో పాపాయి, కుడిచంకలో పాపాయి అమ్మకు 'టాయి') చెంపదెబ్బ కొని, విలాపంగా వాపోయే కళ్ళతోన్న నవనాగరికపు వన్నె

లాయరు సాక్షితో: "నీకు చదువు రాదన్నావే! మరి నా ప్రశ్నలకెలా జవాబులిచ్చావు?

సాక్షి: అర్థంలేని ప్రశ్నలకు జవాబు లిచ్చేదానికి చదువు అవసర్యం లేదండి!

లాడిని మాంచి 'లోకమే ఒక పెద్ద జైలు'— అనుకుని నిట్టూర్చాడు. ఇంట్లో దండెకు దిటుగా ఓ అంగీ (చొక్కా) యిరవై నాలుగ్గంటలూ—'వెధవ, శనివస్తుంది, దౌర్భాగ్యపు మొగుడా'—అని తిట్టితిట్టి సొమ్మసిల్లిపోతూంటే ఒక భక్తయ్య 'రామా, కృష్ణా, గోవిందా' అనుకోడానికి వీలు లేక, సన్యాసం పుచ్చుకున్న సందర్భంలో—పాణిగ్రాహి కాలేజీ విద్యార్థులనుండి తీర్థయాత్రల ఖర్చులుగాను అతనికి సర్వమిప్పించాడు; ఆత్మహత్య చేసుకున్న ఒక శవం గాడి జేబులో—"నా చావుకు ఎవరూ కారకులు కారు. అసలిది చావు కాదు... బ్రతికి బయటపడడం. నా యింటిదాని పోరు పడలేకుండా, విశ్రాంతికోసం ఆత్మహత్య చేసుకుంటున్నాను."—అన్న మాటలతో వున్న చీటి వుదంతం తెలుసుకుని, గబగబా యింటికెళ్ళి—గ్రామఫోను చూడిపి. తనకు సొంతంగా—ఒక విషాదగీతం పాడించుకున్నాడు!...వీటికన్నా తార్కాణాలు మరేం కావాలి?...

వాళ్ళమ్మ—చనిపోయే రోజుల్లో—"ఒసేయ్! మన పాణి బుద్ధుడై ఉద్ధరించేటట్టు లేదు. త్వరగా ఓ పిల్లని కని, వాడికి ముక్కుతాడు వేసే భారం నీది!" అని సవినయంగా కూతురికి ఆ పెద్ద భారాన్ని అప్పగించింది. "ఛీ! దానికి పిల్ల పుడితే యింకేమైనా కొన్నాళ్ళు గానీ—ఛస్తే నేను చేసుకోను—" అన్నాడు పాణిగ్రాహి—నీటబడిన చేపలా విలవిల్లాడిపోతూ.

"మంచి నెపం! ఇదే పంతమే విడిచి! విడిచి పెళ్ళి చేయకుండా నేను కన్నయినా మూస్తానా?" అంటూనే పాపం—అమె తన పంతం నెగ్గించుకోకుండానే కన్ను మూసేసింది.

"ఒరే పాణీ! అమ్మగారి ఆత్మశాంతి కోసమన్నా పెళ్ళి చేసుకోరా బాబూ!"— అంది నవనీతం.

"నా మనశ్శాంతి కదా—అమ్మగారి ఆత్మశాంతి?" అన్నాడు పాణి

"ఇంతటి బ్రహ్మచర్యదీక్ష లోకమందు మరెందైనగాని, మరెలోకమందైన గాని గలదే?..." అంటూ ఆశ్చర్యపోతున్నాడు నారాయణబావ

పాణిగ్రాహి వాళ్ళ పాతింటిలో నవ

# ★ నచ్చిన పిల్ల ★

లే:—"ఇదిగో! ఇక నేను శలంగాడిని పోతాను. మీరు తోరికైనా వెళ్లిపొండి; ఇక్కడైనా ఉండిపొండి; నేను మూపోస్తలు కళ్ళిపోతున్నానుమండీ!" అంటూ వినుక్కున్నాడు.

నవనీతం చిన్నబోయి—"ఛీ! నీ అఘాయిత్యం కూల! నువ్వు ఏమీ కొనద్దూ, ఎక్కడా పోవద్దు! ఇలా యోగిగా నే ఉండిపో!— నాకేం?" అంది.

తర్వాత అక్కా, బావా ఊరు వెళ్ళిపోయారు. పాణిగ్రాహి కాలేజీకి వెళ్ళిపోయాడు.

సెలవుల్లో అక్కగారి టౌన్‌కొచ్చాడు పాణిగ్రాహి. నవనీతం గట్టినిశ్చయం ఒకటి చేసేసుకుంది—"ఈసారి విడిచి పెట్టకూడదు"—అని.

కొన్నాళ్ళ సంభాషణంతో — బాగాయ కూడా పాణిగ్రాహి అభిప్రాయంతో ఏకీభవించక తప్పలేదు.

"నువ్వన్నది నిజమేనోయ్ పాణీ!... అసాధ్యాలన్నీ ఈ ఆడవాళ్ళనోట్లో నేవున్నాయి. ఈ తెలివితేటలున్నాయి మాకెన వీళ్ల నోటి మాటపోటులు మగవాడు మాత్రం భరించలేడు..." అని ఒప్పుకు నేదాగా ఒకరోజున.

"మాడు బావమరదీ! మా ఆవిడ మీ అక్కయ్య ఎలాగుంది?..."

"అమ్మ కోకిలమ్మ!"

"ఒప్పుకున్నావా?..."

"రానిస్తా..."

"ఇక విను! జాతిప్రేమయినా వుందనిపించుకుంటావా!...—అంతే"—నవనీతం, "నేనూ కాలేజీ చదువు చేరాల్లో"—ఓ స్నేహితుడు "ఒరే నారాయణా! అందరూ నన్ను కోతిపోయినా — నువ్వు అనుకుని త్వంలో ఈ రీతిలేవు దవ్వుకదా? — యేది అక్కడ నిల్చున్న ఆ అమ్మాయిలో నీకు నచ్చిన అమ్మాయిని దప్పచెప్పిందే చేసెయ్యి" అన్నాను. నా రహస్యాయం పొంగిపోయింది. పొంగింది పొంగి ఊరుకోక—పొంగిపోయింది..."ఆకాశము నీలంగా నున్నది; ఆకుపచ్చగా నున్నది; గులాబి పువ్వు ఎర్రగా నున్నది; సీమబొగ్గు నల్లగా నున్నది; కానీ—మా నవనీతం పళ్ళు చూడండి-ఎంత తెల్లగా నున్నవో!... ఆమె నిత్యమూ బినాకా టూత్ పేస్టు నే వాడును..." అంటూ ఏదో నాకు తోచింది కొస్తా ఆ సీను ఆమె గ్రహించి ఎటు తిరిగి, చురచురా చూసి చూసె. "పెళ్ళి కానీ, నీ ఆట కట్టిస్తా" నంటూ—ఆ డ్రెస్సు లోకి వెళ్లిపోయేలా ఒక్కవిసురు విసిరింది. ఇప్పుడు ఆమె ప్రతిజ్ఞ అక్షరాలా నెరవేర్చుకుంటోందనుకో! బినాకా టూత్ పేస్టు కావాలంటుంది; రెమింగ్టన్ తో సినిమాకు వెళ్దామంటుంది. ఆమె పెట్టెలు తెరిచి, ఒక చిన్న చీరకొట్టు పెట్టొచ్చు. పూల దుకాణంలో ఒక పువ్వు మిగిలిపోయినా ఊరిడ మనసొప్పదు. దినిమాట కాదన్నానా-అలిగి మాల కూర్చడం, సాధింపులూ, ఎత్తిపొడుపులూ, గుసగుసలూ-అబ్బ ఎందుకులే! సన్యాసిస ఖ....!

"నేనుకున్నది అనుభవించక తప్పతుందా బావా?...నీ ప్రారబ్ధం! ఏంచేద్దాం? ఏకాంతంగా ఏడువు!" అన్నాడు పాణిగ్రాహి.

"అయితే బావమరదీ! నువ్వు పెళ్ళి చేసుకోవన్నమాట?"

"మాటంటే-మాట తప్పుతానా?...మాట తప్పడం మా వంశంలో లేదు..."

వంటింట్లోంచి ఈ మాటలన్నీ విన్న నవనీతం-గరిటెతో నారాయణ ఎదుటకొచ్చి-"చాల్లే వూరుకోండి! ఏమిటా మాటలు?" అంటూ భర్తను చీవాట్లు పెట్టింది.

"నేనేమన్నానని? మీ తమ్ముడేగా ఆడజాతి మీద తిరగబడ్డాడు?..." అన్నాడు నారాయణ-వీపు కోతి నాదుతున్నాంగదా-అనుకుంటూ.

"వాడిప్పటికే భయపడి గంభీరంగా కూర్చున్నాడు. వాడికి మంచిమాటలు చెప్పక, లేనిపోనివి చెప్పి, వాడి మనస్సుంకా విరగ్గొట్టండి. ఇంకేమనుకున్నారు వాడికి? అమ్మ ఉందా, నాన్నున్నాడా?.. వాడికి ఒక దారి చూపించడం పోయి, యిదా మీరుచేసే ఘనకార్యం" అంటూ చెమర్చిన కళ్ళను చీరకొంగుతో తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది నవనీతం.

"మిగిలిన ఆడవాళ్ళ విషయమేమో గానీ బావా-మా అక్కయ్య మనస్సు మాత్రం నవనీతమే!" అన్నాడు పాణిగ్రాహి నవనీతంలా కరిగిపోయి.

* * *

పాణిగ్రాహికి ఒక సుందరి కనిపించింది! ఎక్కడ అని అడగండి ఆ మేడలో!

ఆ సుందరి కనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదని మీరూ ఒప్పుకుంటారు గనుక ఆశ్చర్యపడవలసిందంతా ఒక్క పాణిగ్రాహి విషయంలోనే! ఆ తరాని వాడు ఈడుగా లాడుతూ కనిపిస్తే మనం ఆశ్చర్యపోమూ? అతడామెను నగ సారాగ్ర పేమి చూడు. కనుక ఆమెను "ఏకసన్య" అనవచ్చు. అటువంటి ఒక చక్కని ఏకకన్యలో తప్ప మరెవరిలో వుంటుంది?...


విషపు కోతగాయములకు



జామ్-బక్ తో
త్వరితంగా మానును

కోతలు, పగుళ్లు, కీటక కాటులను త్వరితంగా నివారించును. . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను శీఘ్రంగా మాన్పును . . . చర్మం గట్టిని నిర్మూలించును. ఏబాధకైనను జామ్-బక్ వాడవచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, మాపెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది చర్మవ్యాధి నివారణకు చర్మసౌందర్యమునకు ఒక్కటే—జామ్-బక్, జిగటగా లేని ఔషధ క్రీమును వాడి చూడండి.

Zam-Buk

జామ్-బక్
మూలికా బామ్



ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును. సి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారిది.

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ,
4/6, సైనప్ప నాయక్ వీధి, మద్రాసు 1.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరిక గా కూర్చొని వుంటే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్టర్డు పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-pathic Colleg
(AWM) Jullundur City

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి
బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17

# నచ్చిన పిల్ల

గడచిన రాత్రి—అతని అంతరాత్మ అతన్ని అడిగింది..."ఆమెకోసం అగ్నిలో దూకమన్నా దూకుతావా?..."

"తప్పక!......" పాణిగ్రాహి సమాధానం.

"సంజీవిపర్వతాన్ని తేగలవా?"

"అరక్షణంలో..."

"దేవదానవులతో పోరాడగలవా?..."

"సవాల్!"

* * *

"ఆ మేడగదిలో నున్న చిన్నదెవరు?" అని అడిగాడు పాణి.

"ఎందుకా వివరాలు?...నువ్వేమన్నా పెళ్ళిచేసుకోబోతావా, ఏమన్నానా?" అన్నాడు బాబు

"తప్పకుండా" అని మాటజారగొట్టి, మాట తప్పినవాడని అనిపించుకోవటం ఇష్టం లేక—"పూర్తిగా—తెలుసుకున్నామని నీకు తెలిసే చెప్పు." అన్నాడు పాణిగ్రాహి.

"అది తాసిల్దారుగారి మేడ. కొత్త తాసిల్దారు ఈ వూళ్ళో అంటే ఆ మేడలో కాపురం పెట్టి ఒక వారం అవుతోంది అంతే! అంతకన్నా నాకేం తెలీదు. నిజం." అనేసి—కాఫీకొస్తున్న నవనీతం దగ్గరికి వెళ్ళి! "మా తమ్ముడి బ్రహ్మచర్యవ్రతం ఇంకెన్నాళ్ళో కొనసాగదులే! అప్పుడే—ఆ తాసిల్దారింట్లో అమ్మాయి మీద కన్నేశాడు!" అంటూ నవ్వేశాడు—నారాయణ.

"నిజంగానా?" అంటూ నోరు తెరుచుకుని నవనీతం.

"నిజం!"—[illegible]

తొమ్మిదిన్నరకల్లా మిస్టర్ నారాయణ బి. ఎ., బి. ఇడి. స్కూలుకెళ్ళిపోయాడు.

పాణిగ్రాహికేం తోచలేదు. కిటికీదగ్గర కుర్చీని దగ్గరగా తీసుకున్నాడు. స్నానం చేశాడు. తిరిగివచ్చి కిటికీదగ్గర కూర్చోబోయాడు. అక్కయ్య పిలిచింది. టిఫిను తిని, కాఫీ తాగాడు. కిటికీ దగ్గరికొచ్చి కూర్చున్నాడు.

ఆ మేడగది కిటికీలోంచి—అతని ప్రణయ సామ్రాజ్ఞి తెల్లని దుస్తుల ఒక సంధ్య 'ఛాయ'లా కనిపించి, మైమరపించి, మాయమైపోయింది.

పాణిగ్రాహి ఏదో తత్వం పాడబోయి, చటుక్కున నాలిక్కరుచుకుని, "అయ్యో, ప్రేమగీతమన్నా కోరుకున్నానుగా నే!" అని గిలగిల్లాడిపోయి. అటుపిమ్మట—'ప్రేమగీతం రాకపోతే పోయె; అన్యాయంగా నాలిక్కరుచుకున్నానే!' అంటూ వాపోయాడు.

తలలో కలలు మెదిలి, కలలో అతను మెదిలి. కల కరిగి, ఇంట్లోకి ఒరిగి, "నేనెక్కడున్నాను?" అని ఆశ్చర్యపడిపోయి, "ఇది కలా?" అని నిరాశ పడిపోయాడు.

చదివి బాగుపడదామని పుస్తకం తీసుకున్నాడు. తెరిచాడు. చదవబోయాడు. అంతలో—తన ప్రియురాలు నవ్వుతూ కనిపించింది. పేజీ తిరగేశాడు. అక్కడా అమ్మాయి బొమ్మ! కావ్యపుస్తకంలో తాసిల్దారుగారి అమ్మాయిలా బొమ్మ వేసున్నారో అనుకొని, కళ్ళు నులుముకున్నాడు. పుటన్నీ తిరగేశాడు. అన్నిట్లోనూ ఆ ఎలనాగ నగుమోమే...పుస్తకం మూసి, ఆ మేడ గదికేసి చూశాడు. సర్వాంతర్యామిలా అక్కడా సాక్షాత్కరించి, అంతలో అంతర్ధానమైంది ఆ సుందరపాపని.

పాణిగ్రాహి లేచి బయటికొచ్చాడు. అతన్ని చూసి భగ్గున మండిపడుతున్నాడు సూర్యుడు.

"ఇప్పుడే భోంచేస్తావా, బావతో బాటు భోంచేస్తావా?" అంటోంది నవనీతం—యింట్లోంచి. అతని చెవులు మరవూడిపోయిన మిషన్లా వూగుతున్నాయి. అతడు గడియారం చూసుకున్నాడు. పదకొండు గంటలా ఏభైనిమిషాలైంది. నడిచాడు. వరండాలో పాల్గొన్న ఆటగాడిలా నడిచాడు. ఆ మెట్లదగ్గర ఆగాడు. "అమ్మయ్య! ఎంతదూరం! ఎంతసేపు!" అంటూ నిట్టూర్చాడు. గడియారం చూసుకున్నాడు. పదకొండు గంటలా ఏభైఒక్క నిమిషాలు.

ఆ మేడ చాలా అందంగా వుంది. ఆ అమ్మాయి లేకపోతే—ఆ మేడకు అందమే లేదేమో! ఆ మేడకు ప్రహరీగోడ లేదు. ఇంటిముంగిట అమ్మాయి నవ్వుల వనంలా చిన్న పువ్వుల తోట! ఆ తోటకు మూడు వైపులా వెదురుబద్దల తడికెలు. సన్నగా అల్లిన తడికెలతో చిన్న తలుపు ఆ తలుపుకు, మేడ తలుపుకు కలుపుతూ తోటనడుమ సన్నటి త్రోవ.

మేడ వసారాలో—ఆ అమ్మాయికి కాపలాదారులా—ఓ పెద్ద కుక్క గొలుసులో కట్టబడి వుంది. పాణిగ్రాహి—తోట తడికల నిలబడి తటపటాయించాడు. కుక్క బిగ్గరగా 'భౌళ్ళు' మంది. పాణిగ్రాహి ఎగిరిపడి, గుండె సర్దుకుని, గుండీ సర్దుకుని—"నువ్వే పిల్లి!" అన్నాడు.

గుట్టమీద నిలబడి దూరంగా లోయలోకి చూసే పెద్దపులిలా—నిలబడి—'ఏదీ, గుండెలుంటే రా చూద్దాం' అన్నట్టు చూసింది కుక్క. తన అధికారత్వానికి నిరసన తెలుపుతున్నాడు పాణిగ్రాహి.

ఇంట్లోంచి ఒకడు బయటికొచ్చాడు. కళ్ళగోచి, బనీను, పెదమీసాలు—చేతిలో సంచీ—వాడి నౌకరీ నౌకరుగిరి అని చూడగానే చెప్పొచ్చు. వాడు పాణిగ్రాహిని చూసి, "ఎవరు నువ్వు?" అన్నాడు. మళ్ళీ గబుక్కున "ఏం కావాలి?" అన్నాడు.

పాణిగ్రాహికి ఏమీ తోచక—మాటలు తడబడ—"నువ్వు తాసీల్దారువా?" అన్నాడు.

వాడు ఏమీ చెప్పలేక యిరుకున పడి "ఏం?" అన్నాడు.

"తాసిల్దారుతో పనుంది."


"తర్వాత రండి."

"ఇంట్లో లేరా?"

"తర్వాత రమ్మంటే—లేరని అర్థం."

"ఇంట్లో మరెవ్వరూ లేరా?"

"అమ్మాయిగారూ, వంటావిడ తప్ప

★ ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ-2

Sole Agents for Circars and Rayalaseema

M/S ఆక్మె ట్రేడ్ ఏజన్సీస్

పి. బి. నెం. 116—విజయవాడ-1.

NVKRs'

లో మైనా లేదు."

"నిజంగా?"

"నాకుర్రా మీ శ్రేయస్కున్నాయ్!"

"నువ్వెవరవు? అమ్మాయికి బావగారువా?"

"నీ మాటలూ, నీ వాలకమంతా చూస్తుంటే — తహసీల్దారుగారి మేనల్లుడివిలా వున్నావే?..."

పాణిగ్రాహి పులకరించిపోయాడు. "నీనోట మంచిదనే - నువ్వన్నట్టే -'నల్లు' డినో, అల్లుడినే కాకూడదేంటి?..."

"ఏందీ?—ఇటువంటి మొగనా లేసి దిసికి అని-నీకుట్లా ముగనూ అల్లుడయ్యేది? - వెళ్ళవయ్యా వెళ్ళు!" అంటూ ఆ 'నౌకరుడు' బజారుకు గాబోలు వెళ్ళిపోయాడు.

పాణిగ్రాహి కోపాన్ని చల్లార్చుకుంటూ - మేడప్రక్కన సందులోకి వచ్చాడు. తల పైకెత్తి పైపైకి చూశాడు. కిటికీ సరిగ్గా కనిపించలేదు. వెనక్కి ఒక్కొక్క అడుగే వేశాడు. రాయి తగిలి - 'సహజమైన నటన అంటే యిదే!' అనిపించేలా దభేలున క్రింద పడ్డాడు.

నీళ్ళల్లో రెండు కదలాడించినట్టు, నాలుగు చిలుకలు పకపకలాడినట్టు —'కిలాగు' మంటూ ఓ నవ్వు వచ్చి చెవిలో పడింది. పాణిగ్రాహి— కిటికీ చువ్వల మీదనుంచి కనిపిస్తూన్న రెండు నీలి నేత్రాలను, ఓ ముత్యాలదండను చూశాడు. తల తెగిపోయినంత బాధపడ్డాడు. అలిగిన సత్యభామలా ముఖం పెట్టాడు. ఆమె నవ్వడం ఆపి వూరుకుంది. వెళ్ళిపోతే నన్నట్టు రెండడుగులు వేశాడు, తిరిగి చూశాడు. ఆమె బొమ్మలా అలాగే వుంది "వెళ్ళిపోనా?" అన్నట్టు చిరునవ్వు నవ్వాడు. ఆమె కూడా జంకు లేకుండా నవ్వింది. చారెడు తేనె నాక్కున్నట్టయింది పాణిగ్రాహికి. అతని శరీరం బరువుగా లేకపోతే - అతని మనస్సు బొందెతో బాటు పైకి తేలిపోయేదే!...

"నువ్వు పైన. నేను కింద. పైకి రాగలను?" అంటూ సంజ్ఞ చేశాడు. ఆమె సిగ్గుపడి తలొంచుకుని, చేతిగాజులు సవరించుకోసాగింది.

పాణిగ్రాహి చుట్టూ చూశాడు. చుట్టూ చెట్లే! ఆ చెట్లసందుల్లోంచి బావగారియిల్లు ఆయింటికి ఒంటికన్నులా తన గదికిటికీ కనిపిస్తున్నాయి. మేడ ప్రక్కన దగ్గరగా ఓ సీరెసు చెట్టుంది. ఆ చెట్టులోంచి, స్వర్గానికి నిచ్చెనలా ఓ కొమ్మ కిటికీ దగ్గరగా వెళ్ళి ఆగింది

చెట్టెక్కాలంటే భయపడే పాణిగ్రాహి వానరంలా చెట్టు పైకి లంఘించాడు. కొమ్మ మీదికి దాటుకున్నాడు కిటికీకి నీలవేణికి దగ్గరగా ప్రాకి నిలబడ్డాడు...ఆమె అతని కేసి తెల్లబోయి చూస్తూ నిలుచుంది.

"నా పేరు పాణిగ్రాహి!" అన్నాడు.

"బి.ఏ. చదువుతున్నాను!" అన్నాడు.

"నీ పేరేంటి?" అన్నాడు.

ఆమె చెప్పలేదు.

"చెప్పవూ?..."

ఆమె సిగ్గుతో - తొలిపొద్దున విచ్చిన తమ్మిపూవులా ముడుచుకుపోతోంది...

"పోనీలే!...నువ్వంటే నాకు చాలా యిష్టం!—మరి నేనంటే నీకిష్టమేగదూ?..."

ఆమె చెంపలు చిదిమి వేసినట్లు ఎర్రబడిపోయాయి.

"మరైతే-మనిద్దరమూ పెళ్ళాడుదాం.." అన్నాడు పాణిగ్రాహి. ఆమె రెండు చేతులతో ముఖం గట్టిగా కప్పుకుని—పరుగెత్తిపోయింది. పాణిగ్రాహి కిటికీమాట కూడా మరిచిపోయి—తన తలపులకొమ్మను పట్టుకుందామన్న తొందరలో పట్టుకొమ్మని విడిచిపెట్టి, మళ్ళీ చెట్టుకొమ్మనే పట్టుకున్నాడు.

ఇంతలో—యింటిముందు ప్రత్యక్షమైన తహసీల్దారు—యింటిప్రక్క సీరెడుకొమ్మకేసి చూశాడు. 'అశోకవనమున హనుమంతుడిలా' పాణిగ్రాహి అతని కంట పడ్డాడు. తహసీల్దారు రాకడ పాణిగ్రాహి ఎరుగడు. అతనికి ఓ పొలికేక మాత్రం వినిపించింది. "ఎవరది చెట్టు మీద?"

ఈ కేక చెట్టు మీదున్న వాడి చెవిని బడేలోగా—తహసీల్దారు చెట్టుకిందికొచ్చేశాడు.

మరో కేక: "ఎవరు నువ్వు?..."

"నేను స్వర్గంనుంచి వస్తున్నాను. భూలోకానికి రిటూ జారి!" అన్నాడు - కొమ్మపైనుంచి-పాణిగ్రాహి.

"ఏమ్! తాసీల్దారుతోనా నీ పరియాచకాలు?..."

"మీరు తాసీల్దారులా?—" పాణిగ్రాహి గుండె జారిపోయింది.

"చెప్తాను కాస్కోండి!..." అన్నాడు తసీల్దారు—మూలిగే నక్కమీద తాటికాయ వేస్తూ.

పాణిగ్రాహి భయంతో గడగడలాడిపోయాడు. అతని కాళ్ళు చేతులు వణికిపోయాయి. అతడెక్కిన కొమ్మంతా వణికిపోయింది.

అతడిమాటలూ వణికిపోయాయి. "మరి...మరి...మరిగా...మరిగా...గా...గాలి పటం...చి...చి......చిక్కుకొంది..."


రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....అంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును



రీటా అందమైన కేశములను పెంచును.

విటో కంపెనీ, మద్రాసు.

R.1-T6

తాసీల్దారు కది—"తరిగాం తరిగాం తరిగాం తిధిగిణ తకతోం తదిగాం..." అని వినిపించింది. "దిగిరా కిందికి" అంటూ గర్జించాడాయన.

పాణిగ్రాహి ప్రాణాలు పైకెగిరి పోయాయి. గుండెదడతో కాళ్ళు గడగడలాడి దిగబోయే గడబిడలో - నేరేడు పుల్ల ఒకటి పటుక్కున విరిగింది. హడలిపోయి, "అమ్మోయ్" అని కేకేసి కళ్ళుమూసుకుని, మెల్లిగా కళ్ళు తెరచి—విరిగినది తానున్న కొమ్మ కాదని, తాసీల్దారు తలపైన బడిన చిన్న రెమ్మ అనీ తెలుసుకున్నాడు.

"దిగిరమ్మంటుంటే?..." అయ్యో దురదృష్టమా! ఇంత మొండివాడుగా వున్నాడేం ఈ తాసీల్దారు?...

"లేదండీ! తెలియక ఎక్కానండి! బుద్ధుంటే యికెప్పుడూ ఎక్కనండీ!" ఏడుద్దామనుకుని ఏడవలేక పోయాడు పాణిగ్రాహి.

"నిన్నేమీ అనను లే! రా కిందికి!"

పాణిగ్రాహి ముఖం చూస్తే—అతి సభ విధించిన శిక్షకు—యావజ్జీవిత కారాగార వాస శిక్షకూడా దీటురాదేమో అనిపిస్తుంది.

తాసీల్దారు తనని బట్టలూడదీసి, చింతబరికెతో వాతలెగరగొట్టిగాని విడిచిపెట్టడు—అని నిశ్చయించుకొనేశాడు పాణిగ్రాహి. అంతటి భయంలోనూ, అతనికో ఆశాజ్యోతి కనిపించింది. అది—కిందికివెళ్ళాక పలాయన మంత్రం పఠించడం!...తప్పుకుంటూ తారుతూ కిందికి దిగివచ్చాడు.

తాసీల్దారు-యింట్లోకి దారితీస్తూ—"లోపలికి రా." అన్నాడు.

"ఈసారికి నన్ను విడిచిపెట్టండి!..." అంటూ బతిమాలుతూనే లోపలికి వెళ్ళాడు పాణిగ్రాహి.

తాసీల్దారు కుర్చీలో కూర్చున్నాడు.

పాణిగ్రాహి అతనికి కొంతదూరంగా నిలబడ్డాడు. "కూర్చో" అన్నాడు తాసీల్దారు!

"ఫరవాలేదండీ! నిలబడే వుంటానండీ. ఇంటికెళ్ళాలండీ!"

"ఫరవాలేదు కూర్చో!"

"మీరు పెద్దలు! మీ ముందిలా కూర్చోవడం తప్పు." అంటూ అతిప్పా కొస్తా చేసేశాడు పాణిగ్రాహి.

"నీ పేరేమిటి?..."

"పాణిగ్రాహి అంటారండీ!"

"ఎవరి పాణి గ్రహించి?"

"నాకింకా పెళ్ళికాలేదండీ!!!"

"ఎవరు నువ్వు? ఎక్కడుంటున్నావ్?"

"మాదీవూరు కాదండీ! ఇక్కడ మా బావ నారాయణ అని బి. ఇడి. అసిస్టెంటు—ఆయనింటికి వచ్చానండి"

"చదువుతున్నావా?"

"బి. ఏ. చదువుతున్నాను."

"నేరేడు చెట్లెక్కాలని బి. ఏ. లో చదువుతున్నావా?"

"ఇంకెప్పుడూ ఎక్కనండీ! నేరేడు చెట్టే గాదు-మరే చెట్టూ ఎక్కనండీ!..."

"ఇప్పుడెందుకెక్కావ్ - చెప్పు."

"బుద్ధి గడ్డితిని..."

"అది! బుద్ధిగడ్డితిన్న కారణమేమిటి?..."

"ఇంకా భోజనమైనా చేయలేదు. నే వెళ్ళాలండీ!"

"ఇదిగో! ఇలా మొండికేసుకొని లాభం లేదు. నీ నాటకమంతా నాకు తెలుసు. నిజం చెప్పెయ్యి! నేనేమీ అనను!"

"ఏమీ అనరు కదా?"

"అనను."

"మరి, మొన్న గదికిటికీలో మీ అమ్మాయిగారు కనిపించారండీ! నన్ను చూసి నవ్వారండీ! నేనూ నవ్వానండీ! చెట్టెక్కి రమ్మని చేయి వూపారండీ. అందుకని చెట్టెక్కానండీ!..." నీళ్లు నములుతూ అన్నాడు పాణిగ్రాహి.

"తరువాత?"

"తరువాతండీ—నా పేరడిగారండీ, ఏం చదువుతున్నావన్నారండీ! 'నువ్వు నాకు నచ్చావు, మా నాన్నతో చెప్పి నిన్ను పెళ్లి చేసుకుంటాను' అని చెప్పి, సిగ్గుపడి పారిపోయారండీ...నా తప్పేమీ లేదండీ!"

"అబద్ధం!" అంటూ తాడెత్తున లేచాడు తాసీల్దారు.

"ఏది అబద్ధం?" అన్నాడు పాణిగ్రాహి.

"ఇప్పుడు నువ్వన్నదంతా పదారణాల పచ్చి అబద్ధం!"

"పచ్చినిజాలు యిప్పుడు మూరతండీ!"

"నీకు పిచ్చిబట్టింది...నువ్వు మా అమ్మాయిని ప్రేమిస్తున్నావన్నమాట..."

"అంతమాట నే నన్నానాండీ? వారే నన్ను ప్రేమిస్తున్నారు."

"అయితే వారిని పెళ్ళాడతావా?" భుజం తట్టి అడిగాడు తాసీల్దారు.

పెళ్ళాడతాననడానికి గుండెలు చాలక సందిగ్ధంలో పడ్డాడు పాణిగ్రాహి. నిన్నటి రాత్రి అంతరాత్మ అడిగిన ప్రశ్నలు, సమాధానంగా తన ప్రగల్భాలు అన్నీ జ్ఞాపకం వచ్చాయతనికి. ఒక్కసారిగా ఒళ్ళుమరచిపోయి, ఛాతీ ముందుకు పెట్టి, పిడికిలి బిగించి గట్టిగా బల్లగుద్ది, "ఆమెకోసం ప్రాణాలిమ్మన్నా యివ్వడానికి తయార్..." అన్నాడు బల్లగుద్దినంత గట్టిగా.

తాసీల్దారు విస్తుపోయి కొరకరచుకున్నాడు: "ముందు ముందు అందరూ నీలా గప్పాలుకొట్టినవాళ్ళే! వాళ్ళకు మళ్లీ నువ్వూ తేలుకుట్టిన దొంగలా వెళ్ళిపోక ఏముంది లే?..."

'లేదండీ! - మీరు ఏ ప్రమాణం చేయమన్నా చేస్తాను. మాటంటే - మాట తప్పితే నాకాలిస్తే - యిప్పుడే రెండు పూలదండలకు ఆర్డరిస్తానండి..."

ఇదిగో - పాణిగ్రాహి! చెబుతున్నాను విను! నువ్వు తొందరపడ్డావు. మా అమ్మాయికి-ఆ విధాత తప్పు మరొకరు సవరించలేని లోపం ఒకటుంది అందచందాలు, గుణగణాలు యిచ్చిన దేవుడు ఆమెకు నోరు మాత్రం ఒకటి లేకుండా చేశాడు..."

"ఏమిటీ?..."

"ఔను. ఆమె మూగది!"

ఇది విని పాణిగ్రాహి అజాండమంతటి ఆశ్చర్యానికి లోనయ్యాడు. మాటలాడలేక సిగ్గుతో చిగురుటాకులా తత్తరించిపోయాడు ఆ అమ్మాయి మూకవిగ్రహం అతని హృదయ దర్పణంలో ప్రతిబింబించింది.

చీపురుదెబ్బలు తిన్న కర్పూరిమ్మడు నవనాగరకపు నెన్నెలాడె మగడు, సన్యాసం పుచ్చుకున్న భర్తయ్య, ఆత్మహత్య చేసుకున్న శవం గాదు-అందరూ జ్ఞాపకం వచ్చారతనికి. అతడు అర్థం లేని సంతోషంతో తాసీల్దారు చేతులు పట్టుకొని, అంత ఆశ్చర్యపోయేలా, ఆనందంతో పెళ్ళా అని నన్ను వరిచేలా-యిలా అన్నాడు.

"అయినా సరే మామగారూ! తాను చేసిన పూర్వఫలము! మీ అమ్మాయిని పాణిగ్రహణం చేసుకోడానికి నేను సిద్ధం కాదా! మూగదానికన్నా మంచిపెళ్లాం ఎక్కడ దొరుకుతుంది కలియుగంలో?..."

"ఎక్కడన్నా యిలా జరగుతుంటుందా? అనొచ్చు మీరు-అంతా చదివి ఇది కథా? కానా-అన్న సందేహం యిక్కడ అనవసరం, ఇది-కథ!

శ్రీవత్స వారి
స్కిన్‌డెక్స్
లోషను, & ఆయింటుమెంటు
గజ్జి, తామర, పుండ్లు,
సిబ్బితము చర్మవ్యాధులకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
మద్రాసు-30